# పాతకలాలు : కొత్తపేజీలు

నిన్న వచ్చిన జీతంలో బాకీలుపోగా ఇక పాతిక రూపాయలే మిగిలాయి. కాఫీ హోటలులో బాకీ పదిరూపాయలు కాంతానికి తెలియకుండా ఎలా ఇవ్వడం ? ఏ పత్రికకన్నా ఓ కథరాసి ఆ బాకీ తీర్చాలి.

గుమ్మంలోకి రాకముందే వినిపించింది ఇంట్లో అల్లరి. బుడుగు, బూరాల కీచుశబ్దం, ఈలలు, ధమధమలాడే బంతి మోత అన్నీను. తిరణాల్లోను, తీర్థాలలో వింటాము అల్లాంటి మోతలు. కురిపించటం సాగించాడు. చిన్నదాని చేతిలోను కోతేవుంది. పెద్దపిల్లాడు ధమ ధమా బంతి లాగుతున్నాడు. సుశీ - చెవులు గింగురుమనేట్లు ఈల ఊదు తున్నది. అందరూ తలో కోతిని తీసు కొచ్చి నా ఎదట నించున్నారు. ఈ వానర మూకకి అధిపతి అయిన కాంతం మేడ మెట్ల నానుకుని నుంచున్నది వాళ్ళ వెనక.

"ఎక్కడివే ఈ కోతులన్నీ ?"

"మనవే నాన్నా" అన్నాడు పెద్ద

## ● మునిమాణిక్యం నరసింహారావు

---

# కాంతం కైఫీయత్

ఏమిటా సంగతి అనుకుంటూ ఇంట్లో కాలెట్టేసరికి చిన్నవెధవ చేతిలో చెక్క బొమ్మను ఆడిస్తూ పరుగెత్తుకుంటూ వచ్చి "కోతినాన్న కోతి" అని దాన్ని పైకి కిందికీలాగి ఆడిస్తూ, బాగుందా "నాన్నా మంచి కోతి నాన్నా" అని ఆ బొమ్మను గురించి ప్రశంసా వాక్యాలు బ్బాయి. మనకన్ని కోతులున్నావా ?

"ఉన్నాయి నాన్నా అమ్మ సంపాదిం చింది."

"నేనురా ? ఓరి వెధవా నే నెక్కడ సంపాదించానురా ? మీరే కొనుక్కొని" అన్నది వాళ్ళమ్మ.

"ఏమి కాంతం ఈ కోతులన్ని

అనామిక

నీ సంపాదనే ?"

"సంపాదనంతా మీ దే కద. నాదే ముంది ?" అన్నది కాంతం కొంచెం ముఖం ముడుచుకుని, దొంగే నవ్వును అణుచుకుని, నేను నవ్వక తప్పింది కాదు.

ఆరోజు సాయంత్రం ఒక్క టీ మాత్రం గుక్కెడు తాగాను. డబ్బుఖర్చు తగ్గించాలనే ఉద్దేశంతో. నా తాపత్రయం ఇల్లా ఉంటే కాంతం ఈ కోరుకలకై ఎంత పాటు చేసిందో అని మనసులో కొంత బాధగావున్నా పిల్లలఆటల్నిచూసి మురిసిపోతున్నకాంతాన్ని అప్పుడేమన్నా అంటే చిన్న బుచ్చుకుంటుందని అప్పటికే మాట్లాడక ఊరుకున్నా. ఇంతలో.. పంచగొస్తోంది నాన్నా మనింటకేఅన్నాడు పెద్దవ్వాయి. వస్తే ఏంరా అన్నా ? పంచ గొస్తే....ఇవన్నీ ఉంటాలె నాన్నా. ఆ రోజున పాడావె. నీకు పాటలొచ్చా నాన్నా" అన్నాడు. నాకేం రావుఅన్నాను. ఏమని పాడాలిరా? అన్నది వాళ్ళమ్మ.

నీవు కూడా పాడలేవా నాన్నా ? నేనెందుకులే నీవు-మీ అమ్మ పాడండి అన్నా. ఎబ్బే : ఆడాళ్ళు పాడతారా ? మగాళ్ళు పాడతారు నాన్నా అన్నాడు మా వాడు ఛాతీ విరిచిమొగాణ్ణి అన్న గర్వం అంతా రొమ్మున అదిమి పట్టి.

ఏమని పాడాలో చెప్పరా మీనాన్నకి. అన్నది ఆవిడ దొంగ నవ్వు నవ్వుతూ. నాన్నా ! ఇది పట్టుకుని "ధరచిమ్మా చనమై అంటాను – నువ్వు అను నాన్నా నేనన్నట్టు" సరే "ధరసింహాసనమై" ఇంకేమి అనాలిరా ? చెపుతా నాన్నా – ధరసింహాసనమై లభంగు కొడుకై — అను నాన్నా. ఛా: వెధవా. ఎవరు చెప్పారురా నీకీ పాట ?


మాస్టారు చెప్పారు నాన్నా. బడ్లో మంచి పాటలు చెబుతారు. వదిలించి గొడుగై —

అది కాదురా తమ్ముడూ "విధించి" అనాలిరా.అని వాడి అక్కయ్య తప్పుదిద్ది శబ్ద రూపం తెలిసిన దానికే మల్లే.

వాళ్ళమ్మ ఒకటే నవ్వడం....చిన్నది గంతులేయడమున్నా. సుశీలలగింగు ? మనేట్టు ఊదేసింది. చిన్నాడు బండి లాగాడు డమడమ మని.

చెవులు గింగురుమన్నాయి. అబ్బా ! ఏమి మోత, కాసేపు ఊరుకోండే అని అరిచాను. ఎవరు నామాట వినిపించుకునేది ? ఇంతకూ ఆవిడ దగ్గరుంది ఏమున్నా, ఎందుకు కొనిమ్మాలె ఇవ్వన్నీనూ? రాని ఆనెక్కు చెపుతా ఆవిడ సంగతి, అనుకుని మేడపైకి వెళ్ళి పోయినాను. ఇంకోగంటకు మామూలుగా భోంచేసి చదువుకుంటూ కూర్చున్నా ఆవిడ రాగానే గట్టిగా చీవాట్లెట్టద్దామని దృఢంగా నిశ్చయించుకుని.

రాత్రి తొమ్మిది కొట్టింది గడియారం ఠాంగ్-ఠాంగ్ మని. అప్పుడే మాఆవిడ



కాళ్ళ అందెలు ఘల్లుఘల్లు మన్నాయి. తలెత్తి చూద్దునుగదా. ఎదుట నుంచున్నది ఓ చేత్తో వెండిచెంబు, మరో చేత్తో జిలేబీల పళ్ళెము పట్టుకుని, మా ఆవిడ కొత్తచీరతో.

"ఎక్కడిదీ కొత్తచీర ?" అన్నాను చూసీచూడ్డంతో. తెల్లపూల గులాబి రంగు సిల్కుచీర నేనెప్పుడూ కొనలేదు మరి.

కొంచెం తలొంచుకుని చీర కుచ్చెళ్ళు సర్దుకుంటూ — ఎక్కడిదేమిటండీ? నాదే. బాగుందికదూ! అన్నది నేను సంతోషించాలన్నట్లు గంపెడాశతో.

కొనేసింది గామోసు ఇంటి ఖర్చుల కోసం దాచిన డబ్బెట్టి! గుండెలో రాయి పడ్డది. సరదాపడి కొనుక్కొని మహదానందంతో నావంక చూస్తున్న మనిషి మనసు నొప్పించడం అన్యాయమే. కాని ఏం జెయ్యనూ. తప్పిందికాదు. అందుకని ముఖాన్ని ముడుచుకుని—

"బాగుండటం మాట అలావుంచు. ఎప్పుడు కొన్నారండీ చీర" అన్నాను బొంగురుగా. "అప్పుడే వచ్చినట్టుందే మహారాజులుంగారికి కోపమూ !" అన్నది పదునుగా నూరి సానబెట్టిన చిరునవ్వును నాపై ప్రయోగిస్తూ.

ఎప్పుడు కొన్నావు? ఎంత? అన్నాను అర్ధనిమీలిత నేత్రాలతో ఆ చిరునవ్వును ఆవతలకి తోసేస్తూ.

మధ్యాహ్నం....ఇరవై రెండు రూపాయలు అన్నది ఎదుటి అద్దంలోకి చూస్తూ కుచ్చెళ్ళు సర్దుకుంటూ.

ఆ కోతులకూ ? అన్నాను అంకెలు కూడుకుంటూ.

అవెంతలెండి. రెండుమూడు రూపాయలే అన్నది తేలిగ్గా. ఎక్కడదీ ఇవన్నీ కొంటానికి డబ్బు నీకు ? అప్పటికి నా మనసులో బాధ చూపుల్లో కెక్కింది.

మనదే ! అన్నది ఆవిడ మళ్ళీ నమ్మకంగా.

అంటే....నేను నీకు ఇవ్వలేదే" అన్నాను ప్రశ్నార్థకంగా చూస్తూ.

ప్రత్యేకం యివ్వాలేమిటండీ— పెట్టెలోంచి తీశాను అంటూంటే కళ్ళలో తారకలు తళుక్కుమని మెరిసినవి.

నన్ను అడక్కుండానే ! అన్నా ఆశ్చర్యంతో. అడగాలా ఏవిటండీ అంటూ దగ్గరగావచ్చి పూమాలవంటి తన రెండు చేతులూ నా బుజాలపై వేసి ముఖంలో ముఖంపెట్టి నవ్వింది. నేను నవ్వలేదు. నేను డబ్బు తేలేక నానా ఇబ్బందీ పడుతోంటే పాతికరూపాయలు ఒక్కసారి మాయంచేసిందనే కోపంతో "చాల్లేఅలా వుండు – చెబుతాను – ఇవాళ నాకు చాలా కోపంగా వుంది సుమీ అన్నాను వినీ వినపడని సణుగుడుగా. ఓయబ్బ. ఇంత మాత్రానికే కోపమెందుకండీ ? అంటూ ముసిముసిగా నవ్వుతూ ముందుకిజరిగింది "అలా నవ్వినా నా కోపం పోదు. నవ్వేటప్పుడు నవ్వాలెగాని–ఎప్పుడుకితే అప్పుడదే పనా ? నా మనసు కని పెట్టా లె అన్నాను. ఆవిడ మనసు కష్టం కలిగితే కలగనిమ్మనుకుని.

నవ్వటం ఆపి ముఖం మల్లె మొగ్గలా ముడిచి అన్నది—ఏం జేశాననీ మీకంత కోపం పిల్లలేడిస్తే అవ్వేవోకొన్నానూ నేనేమో ఈ చీర కొనుక్కున్నాను—ఎన్నాళ్ళబట్టో కావలానికొచ్చిన కొత్తలో నుండీ అనుకుంటూ గులాబీరంగు చీర కొనుక్కోవాలనీ—

ఔనౌను. ఇప్పుడదంతా ఎందుకు— ఇక నెలంతా ఎలా జరగడం?

గడవక ఆగదులెద్దురూ. చూశారూ.... ఈ రంగు ఎలవదట గట్టి రంగు. పూలుచూశారూ :- ఎంచక్క ఉన్నాయో అన్నది అద్దంలోకి చూస్తూనే.

అయితే ఉన్న డబ్బంతా కోతులకు ఖర్చయిందన్నమాట – ఇక ఈ నెలంతా తలకీగోక్కుంటూ కూర్చోవలె.అంతేనా? అన్నాను విసుగ్గా.

ఏం మాటలండీ అవీ ! అంతా కోతులకే ఐందేం ? పిల్లలు ఆడుకుంటారని ఓ రెండు రూపాయలకు కొన్నాను అంతేగా ?

మరి చీర నీ వాక్కుదానికే కొనుక్కున్నావేం? ఇంకెవరికి కొనమంటారు? ఏమిటండీ బుద్ధమూతి పెట్టుకుని అల్లా కూచున్నారు ?

ఏమిటి చెయ్యమంటావు ? సంతోషంగా వుండమంటాను.

ఆ ! పాతిక రూపాయలు ఇస్తేసరి.

రూపాయలు కాకపోతే అంత విలువైంది మరోటి ఇస్తేనో–అంటూ కాంతం నా వెనక్కు వచ్చి రెండుచేతులూ కుర్చీ మీద వేసి ముందుకి వంగింది.

అహ. అలా కుదరదు. నాకు రూపాయలు రూపాయలుగా కావాలె దానికేం భాగ్యం అల్లాగే ఇస్తానూ అన్నది కొంటెగా చూస్తూ.

ఎల్లా ఇస్తావు మీ వాళ్ళ దగ్గర్నుంచి ఏమన్నా....?

అబ్బే మళ్ళీ జీతంరాదూ అప్పుడూ !

నా జేబులోంచి తీసి నాకే ఇస్తావూ ? ఘనకార్యం చేస్తావు. ఇవ్వాళ నీవుచేసిన పని నాకు చాలా కష్టంగా ఉంది సుమీ.

అత్యవసరమైన పనికికాకుండా డబ్బు ఖర్చుచేయ కూడదనే నియమం అలా వుంచి—నాతో చెప్పకుండా డబ్బు పెట్టె లోంచి తీయడం ఎంత తప్పు ?

మనదే కదండీ—అంటూ నా క్రాపును సరిచేస్తు ప్రక్కగా కూర్చున్నది కాంతం. దాంతో ఇందాకటి కోపవూ, మనసులో కష్టమూ తగ్గిపోయినయి. పోనీలే అని పించింది. ఆ ముదురురంగు చిల్కచీర మెరుస్తున్న నీలి కేశబంధం మనోహరంగా వున్నప్పుడు కోపమెలా నిలుస్తుంది !

మనదై తేమటుకు ? ఇద్దరం ఆలోచించి సాధక భాధకాలు చూసుకుని ఖర్చు చేయాలిగాని, నీ యిష్టం వచ్చి నట్లు నీవు ఖర్చుచేస్తే ఎట్లా గడవటం ?

మీరు నాతోచెప్పి ఖర్చు చేస్తున్నారా ?

చెప్పకపోయినా సంసారానికే ఖర్చు చేస్తున్నాను.

నేనూ అంతేనండి. ఇంకో విధంగా పాడు చేస్తున్నాననుకోకండి.

మీరు చేసే వ్యయమంతా సంసార సౌఖ్యానికేనని ఎట్లా అనుకుంటున్నారో అట్లాగే చీరలు రెవికలు, ఆటవస్తువులూ కొని పిల్లలూ నేను సంతోషిస్తుంటే మీ కానందం కాదండీ ? నేను అందంగా కనుపించడం మీ ఆనందం కోసమే । ఈ మాత్రం తెలియదూ? అన్నది చెమ్మగిలిన కనులతో.

పోనీ చీరకొంటే కొన్నావు — ఆ కోతు లెందుకూ ? డబ్బు దండగ. ముద్దు మురిపెం వుండద్దూ. పిల్లలు ఎంత సంతోషించారో మీరూ చూశారుగా.

అవును గాని అది అలావుంచు నీవు నాతో చెప్పకుండా డబ్బు తీయడం దొంగతనం. దొంగతనమా.... మీ డబ్బు మీరు తీసుకుంటే దొంగతనమైతే నాదీ దొంగతనమే.

నేను సంపాదిస్తున్నాను.... అన్నాను గర్వంగా.

మీరు సంపాదించడం నేను ఖర్చు పెట్టడానికే అన్నది కాంతం దృఢంగా. ఔనౌను. మహాగొప్ప సిద్ధాంతం. సాయిబు సంపాదనంతా బూబమ్మ కుట్టుపోగులకే కద బాగుంది. ఇట్లాగు అంటే— ఇట్లా భర్తనడక్కుండా భార్య డబ్బును దొరల సంఘంలో లేమికూడదు. తీస్తే ? ఆ తీస్తే? చెప్పండి ఆ తీస్తాను. తీస్తే ? యింకేముంది. ఆరోజుతోవారి దాంపత్యం చెల్లు. ఎవరి దారి వారిదే, వెళ్ళిపోడమే । ఆ నిస్సందేహంగా. విడాకులు పుచ్చుకుని ఎవరి దారిని వారు వెళ్ళిపోవడమే. పోమే వాళ్ళుపోక ఆ ఆకులు పుచ్చుకోపడ మేమిటే? ఆకులుకావవి. విడాకులు, అంటే డైవోర్సు. డైవోర్సు అంతే.

చచ్చాం. నీ కెల్లా చెప్పడం.

'చెప్పడమే మీ వృత్తి కదా. ఈ మాత్రం చెప్పలేరూ.

అదివేరు. బళ్ళో కుర్రాళ్ళకి తెలిసీ తెలియకుండా పెద్ద ఇంగ్లీషు మాటలు

వాడి హడలకొట్టేస్తే మళ్ళీ నోరెత్తరు. నీకు తెలుగులో చెప్పడం కష్టం. డైవోర్సుఅంటే భార్యా భర్తలకి పొత్తు కుదరనప్పుడు వాళు కోర్టులో తమ దాంపత్యాన్ని విచ్ఛేదం చేసుకుంటారు.

సంబంధం తెంచుకుంటారన్నమాట.

ఆ అదీ.

తెంచుకుంటే తెగిపోతుందీ వాళ్ళ దాంపత్యం !

మహారాజులాగ ఠకీమని తెగుతుంది. నిమిషంలో....

పిల్లలుంటే ? వాళ్ళకేదో ఏర్పాటు – అంటే ఏ ఆసుపత్రికో పిల్లలను పెంచే సంస్థకో ఇచ్చేస్తారు.

ఓరి వీళ్ళ అమ్మకడుపు మాడ–ఎంత విడ్డూరం. ఆడదికూడా కోపంవస్తే విడాకులిస్తుందన్నమాట భర్తకి. ఓ భర్తనీ, పిల్లలనీ నిక్షేపం లాటి సంసారాన్ని వదిలేస్తుందేం ? వాళ్ళలో ఆ పని తప్పుగా వుండదు అంతేగదండి !

"అదీ సంగతి."

వాళ్ళ దుంపదెగిరి. ఇక నాకు చెప్పకండి.

అల్లాకాదు. మనము వాళ్ళ వద్దనుంచి కొన్ని విషయాలు నేర్చవలసి వున్నది. ఇప్పుడు చూశావు. ఇల్లా విడాకులివ్వడం మూలాన ఆడదానికి స్వేచ్ఛ ఏర్పడుతుంది. అదీ లేకపోతే భర్తతో ఇష్టం లేకపోయినా కాపరం చెయ్యాలె. అంటే– నీచమైన దానిసతన మన్నమాట. ఆగండి ఇక చాలు. అన్నది ముఖం చిట్లించి.

ఉండు మరి కొంసంటావిను. ఇష్టం లేనప్పుడు వదిలేసి—తాడు తెంచుకుని అనండి–అన్నది ఈసడింపుగా.

అదేలే వాళ్ళకి తాడుండదు. అట్లా వెళ్ళిపోయిన ఆడది ఆత్మగౌరవాన్ని వ్యక్తిత్వాన్ని సాధిస్తున్నది.

దాని నెత్తి లెండి..ఇక ఊరుకోండి. మన పురాణాల్లో ఎవరికీ ఇటువంటిది లేదు. ఏదో కొట్టినా తిట్టినా భర్తనే నమ్ముకోవడం తప్ప.

ఆ విషయాలు ఆదర్శాలు పాతవి. ఆ కాలం వేరు. నీవు ఈ కాలానికి సంబంధించిన ఆదర్శాలను తెలుసుకోవలసింది.

ఓ....ఊరికే తెలుసుకోవడం ఏం ఖర్మ ఆచరణలో పెడతాను సరేనా ? మేఘాల వెనుక మెరుపులా ఆమె ముఖంలో ఎక్కడో చిరునవ్వు ఒకటి తళుక్కుమన్నది. ఇప్పుడు నీవు చేసిన తప్పుకి దొరైతే ఏంచేసేవాడో తెలుసా ?

ఆ చెప్పండి – విస్తరాకులు – ఛీ ఛీ విడాకులా

అవును అయితే నేను దొరను కాదనుకో—

కాదను కోడమేం ఖర్మ – అవునే అనుకుందాం. ఐతే మీరు నన్ను వెళ్ళిపొమ్మంటారా ? — అంటాననుకో – అప్పుడు నుపేకం చేస్తావు అట్లా చూస్తావెందుకు అప్పుడే ? నీవు యిలాంటి

పనులు చేయరాదని నీతి బోధిచండానికి మాట వరసకు అంటానే అనుకో అపుడు ఏం చేస్తావూ ? అన్నాను.

కాంతానికి మృదువైన మాటలతోనే మంచి నీతి పాఠం బోధించానని సంతోషించాను.

ఏం చేస్తానంటారా ? ఏమిటి చేసేది? వెళ్ళి పొమ్మంటే ఉంటానా ఏవిటంటీ... మాట వరసకు అన్నా నిజంగానే వెళ్ళి పోలేను. అని ఠకీమని తలుపేసేసుకుంది. పసిపిల్ల ఉలిక్కిపడి ఒక్కటే ఏడవడం తేలుకుట్టినట్లు. తలుపుతీయి... ఇదిగో నిన్నే—నరేలే పిల్ల చేతుల్లోని నిలవటం లేదు — అబ్బే తీయండే —

ఇక తలుపు నెట్టుకొని ఇంట్లోకి ప్రవేశించి అన్నాను. "నేను వెడుతున్నాను. ఇక మనకు కుదరదులే" అని

"నేనేం చేశాను? మీకంతకోవం రావడానిక్కి ఎదో సంసారమన్నాక భార్యాభర్తలకి తగూలొస్తే మాత్రం సద్దుకుపోవాలె గాని తెంచుకుపారిపోతారా?—— మాట్లాడరేం. సంసారంగుట్టు, రోగం రట్టు అన్నారు. మీరు నన్నిలా అల్లరి పెట్టడం ధర్మం గాదు. అయినా ఇంతకూ నాతప్పేమిటిటా ?

మళ్ళీ యాకరువు పెట్టమంటావా మొదటి నుంచీ ?

వద్దుబాబూ వద్దు. మళ్ళీమొదలెట్టకండి.

అయితే మరి మాట్లాడక. అమ్మాయ్ నుశీ. బండి ఒకటి పిల్చుకొనిరాఅన్నాను- ఉండవే అమ్మాయ్ ఐతే ఎక్కడికీప్రయాణమూ ?

ఎక్కడికైతే నీకెందుకు. ఎక్కడికో పోతాను. సుశీ ఇంకా ఇక్కడే వున్నావుటే ?

ఐతే వెళ్ళిపోవటం నిశ్చయమన్నమాటేనా అంది కాంతం.

నిశ్చయమా అని మెల్లగా అడుగుతున్నావేమిటి వెళ్ళిపోతుంటేనూ అన్నాను దుఃఖాన్ని దిగమింగుకుని.

"మళ్ళీ ఎప్పుడొస్తారు?"

"నీకేం వేళాకోళంగా ఉందేవిటి ? ఇదే ఆఖరుసారి ఈ ఇంట్లో ఇక...... మాట పూర్తి చేయలేక నా గొంతుకలోకి సన్నని వణుకు వచ్చింది.

ఆరోజున నేనన్నమాటలు హాస్యానికి కాదు. నిజం దైవ ముఖానచెబుతున్నాను. సౌఖ్యంలేకపోయిన తరువాత జీవించడం అనవసరం. అలాగని ప్రాణత్యాగం చేయలేము. ఏదో పెద్దలు ఇచ్చిపోయినదాపతు ఆస్తి వలన సంసారం గడుస్తూంది. నేనున్నా లేకపోయినా కాంతానికి అయిపోయినవి సౌఖ్య దినాలు ఇకముందు. నా బ్రతుక్కి అమావాస్యే. వెన్నెలరాదు. పిల్లలకి భగవంతుడున్నాడు.

నా సంపాదనా, లోకోపకారమూ సున్నకి సున్నా హళ్ళికి హళ్ళి. ఇంకెందుకు ఈ గంపెడు సంసారాన్ని ఈదడం? నేను లేకపోయినా గడిచిపోతుంది.అంచేత

కేవలము మధ్యయైన ఈ సంసారాన్ని వదిలేసి పరాయి దేశాలలో అజ్ఞాతంగా తిరుగుతూ ముక్తిని సాధిద్దామని నిజంగా అంటే నిజంగా అనుకొన్నాను. ఆవిడ మాత్రం నమ్మలేదు. అయితే నిజంగా వెడతారా ? ఆ—సరే ! వెళ్ళే వాళ్ళను పట్టుకుంటే మటుకు ఆగుతారా ? ఒక్క మాట ఇలా చూడండి. పసిది కూడా వస్తుందట ! ఎట్లా డూకుతుందో చూడండి ఒక్కమాటు తీసుకోండి. ఒక్కసారి కాదుగదా—అరసారైనా తీసుకోను. తెంపుకుపోతున్నవాడిని ఈ ప్రేమ బంధాలతో ఎందుకు కట్టేసావ్ ? పొయ్యేవాణ్ణి పోనీయ్. అడ్డురాకు — నవ్వుతావూ ? నీకేం తెలుస్తుంది నా కడుపులో ఆందోళన. నాకు వద్దు ఈ సంసారనరకం. సంఘం శరణం గచ్ఛామి ధర్మం శరణం గచ్ఛామి బుద్ధం శరణం గచ్ఛామి. అబ్బ ! ఎంత కఠినమండీ. సాక్షాత్తు బుద్ధదేవుడే. ఆయన కూడా మహాభినిష్క్రమణానికి ముందు భార్యా పుత్రుల వంక ఒకసారి ప్రేమదృక్కులు ప్రసాదించాడుకదా.

అయితే సరే. ఒక్కసారి ఇయ్యి. ఒక్కసారే. ఒక గాఢాలింగనం – ఒక చుంబనం–సరి తీసుకో–నన్ను బంధించక బుద్ధం–శరణం–గచ్ఛామి–రావడంలేదు మీ దగ్గరినుండి. "తీసుకో–ఇంద–ఊ" రానంటుంటే— దాన్ని కూడా తీసుకెళ్ళండి. జాగ్రత్తగా పెంచండి. శిష్యురాలౌతుంది.

"మరేం అక్కర్లేదు— ఇంద" నిజంగా వెడతారా ?" "వెడుతుంటేనే" పిల్లల్ని జాగ్రత్తగా పెంచు. ఆ వున్నది చాలు. లేదనకుండా గడవడానికి. అని గిరుక్కున తిరిగాను. ఇటు చూద్దునుగదా పిల్లలంతా ఎక్కడికో ప్రయాణ సన్నాహంలో వున్నారు. కాంతంతో అన్నాను.

వీళ్ళను నామీదకి తోలేవేమిటి ? వీళ్ళను తీసుకుపో. నేను వెళ్ళిపోవాలి. ఈ చివరి రోజున కూడా నీవు నాకు అనుకూలవతివి కావూ అన్నాను కంపిత కంఠంతో.

"వాళ్ళు నా మాట వినరు. మీరే చూసుకోండి ఆ విషయం అంటూ కాంతం చెరచెరా లోపలికి నడిచింది. ఒరేయి ఏమిటి బూడ్సులు తొడుగుతున్నావెందుకూ ?

"నేనూ వస్తా నాన్నా." అదేమిటే అమ్మాయి–నువ్వెక్కడికే నుసీ. నువెందుకూ అట్లా చిందులేస్తావూ? నేనూ వస్తా నాన్నా–నేనూను–నేనో–ఉ–ఉ–ఉ.

ఓరి వెధవల్లారా ! ఎక్కడికి వస్తారు? ఎక్కడికిరా వస్తారూ అంటా! మీ అమ్మ ఉప్మా చేసింది పొండి. ఉహూ–ఉహూ–ఉహూ. అరె. ఎక్కడికిరా వచ్చేదీ ? నీవు ఎక్కడికి వెళ్తున్నావు ? "నేను వెళ్ళిపోతున్నాను." ఊ–ఊ– నేను వస్తా నాన్నా.

ఓరి వెధవా! నేను సంసారం వది

లేస్తున్నా." నేనూ వదిలేస్తా నాన్నా".

ఓరి గాడిదా! నేను సన్యాసం పుచ్చుకుంటానికి వెడుతున్నానురా అన్నాను విసుగ్గా.

నేనూ పుచ్చుకుంటా నాన్నా అన్నాడు మా ఐదేళ్ళ వెధవ - నేనో నాన్నా అని బిక్కముఖం వేసింది సుసీ. ఈ చిన్న వెధవలంతా నాతో సన్యాసం పుచ్చుకోడానికి బయలుదేరారు. బుద్ధ దేవుడికే ఒక్కకొడుకు కాబట్టి తెంచుకుపారిపోయినాడు. అదీ నిద్రపోతున్నప్పుడు! అదీ అర్ధరాత్రి! అసురసంధ్యవేళఅరడజనుపిల్లలనువదిలించుకుని వెళ్ళవలసి వచ్చినట్లైతే తెలిసేది. ఈ సంసారానికి మానవుడు ఎట్లా కట్టుబడివున్నాడో. కుర్చీలో కూలబడ్డాను కదలకుండా మెదలకుండాను. పిల్లలు నా ముఖం వంక చూశారు. నేను నవ్వకుండాను గంభీరంగాను ఉండడం చూసి పెద్దపిల్లలు ఒక్కొక్కరే జారుకున్నారు. చిన్నవాళ్ళు ఏడుస్తూ తల్లి దగ్గరకు పోయినారు. కళ్ళు మూసుకున్నాను. ఇంటికి నాల్గుదిక్కులా చూసి నిట్టూర్పు విడిచి గుమ్మం దాటి బైట పడ్డాను ఈ విశాల ప్రపంచంలోకి. వీధి మలుపు తిరిగాను బుద్ధదేవుణ్ణి ధ్యానిస్తూ. వెనకాలనుండి పరిగెత్తుకు వస్తున్నారు రాధా విజయలు. పెద్దవాడు లాగూ, చొక్కా కోటువేసుకుని బూడ్సులు తొడుక్కొని చెమ్కీటోపి పెట్టుకుని నాకు నాలుగ్గజాల ముందు నడుస్తున్నాడు- నేను రావటాన్ని గమనిస్తూ, మాట మాటికి వెనక్కి తిరిగి చూస్తున్నా. పెద్దపిల్లలిద్దరు కొత్త పరికిణీలు కట్టుకుని కొత్త చొక్కాలు తొడుక్కున్నారు. వాళ్ళమ్మనడిగి తీసుకొన్నారు కాబోలు. బంగారు గొలుసులు మెడలో మెరుస్తున్నవి. దూరంగా రోడ్డుమీద నుంచుని నేను పోవలసిన దారినే ముందుగా గబ గబ నడుస్తున్నారు. పంచరత్నాలను నేను మరొక్కసారి స్మరించాను. వీళ్ళనిజూసి నేను తెల్లబోయినాను. అమ్మాయిలను పిల్చివెళ్ళండే ఇంట్లోకి అన్నాను. వాళ్ళు మేము వేరేపనిమీద ఇంకో చోటికి వెళ్తున్నాము. నీతో రావడంలేదు అని కిలకిలా నవ్వుతూ దూరంగా నుంచున్నారు.

నువ్వెక్కడికిరా ఫో అన్నాను. దగ్గరున్న వెధవతో.

నేను వస్తానాన్నా అన్నాడు బిక్క మొహంవేసి. నేను ఎక్కడికి వెడుతున్నానను కొంటున్నావురా అన్నాను. (అమ్మచెప్పిందిలే నాన్నా) అక్కయ్యలు వస్తున్నారుగా నేనుకూడా వస్తా అమ్మ చెప్పిందిలే నాన్నా. నీవూ సినీమాకి వెడుతున్నావనీ. ఆ, ఆ. అని తెల్లబోయినాను పిల్లలిద్దరూ కాళ్ళకి చుట్టేసుకుని ఏడుస్తున్నారు. వీధిలోని ఆడవాళ్ళు కిటికీల్లోంచి చూస్తున్నారు. పసిదాన్ని, చిన్నవాణ్ణి ఎత్తుకుని మళ్ళీ గుమ్మంలోకివచ్చేను. పెద్దవాడు ఇష్టంలేక



"పూజ" చిత్రంలో వాణిశ్రీ, సావిత్రి

మెల్లగా అడుగులోఅడుగు వేస్తున్నాడు నా వెనకే. తలుపు తట్టాను. ఎవరది చెయ్యి వూరుకోలేదు వెళ్ళండి. తలుపూ అయ్యో తలుపు తీయవే – ఎవరా తలుపూ. "నేనే" అంటే....అబ్బ "నేనే" ఎందుకూ ? తీయి చెబుతా "ఏవిటి చెప్పేది. సంసారం పైన విరక్తి పుట్టి పోయిన వాళ్ళకు ఇదేం వికారమూ ? మళ్ళా ఎందుకొచ్చారు ? కాదులే చెబుతా తలుపు తీయి. చేతులు పీకుతున్నాయి.

మా అబ్బాయి వద్దునాన్నా, వెడదాం రా నాన్నా. అమ్మ తీయకపోతే ఏం భయమా ?

ఇంకేం వెళ్ళండి. కొడుకు చెబుతున్నాడుగా సలహా అంటూ తలుపు తీసిందికాంతం. ఎందుకూ మళ్ళీవచ్చారు ? అన్నది అణచి పెట్టుకున్న నవ్వు ముఖంతో.

మరి వీళ్ళంతా ? నన్నేమి చేయమంటారు ? "నువ్వు చేసిందేకాదూ ఇదంతా ? ఈ మాత్రం జయించలేని వాళ్ళు లోకాన్ని జయించడానికి బయలుదేరారు. అంది ఈసడింపుగా పిల్లని అందుకుంటూ. నిజమేలే. ఇక అడ్డంతే అన్నాను విసుగ్గా. ఉహూ .... ఒప్పుకోండి ఓడిపోయానని. సరే ఓడిపోయినాను. కిలకిల నవ్వింది. కాంతం లోపలికి రానిచ్చి దభీమని తలుపేసింది.